


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

బుధవారం 5 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2




# క్రమశిక్షణతో కూడిన అలవాట్లు మంచి భవిష్యత్తును అందిస్తాయి





భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పోలీసు, సూర్యాపేట బ్రహ్మ కుమారిస్ వారి సంయుక్త అధ్వర్యంలో పట్టణంలో 60 ఫీట్ల రోడ్డు లో గల జయ పాఠశాల నందు మాదక ద్రవ్యాల నిర్మూల, విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పి నరసింహ హాజరై విద్యార్థులను, మంచి విజయాలను గురించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రధాన మంత్రి నషా ముక్త్ భారత్ అభియాన్ అనే నినాదంతో మాదక ద్రవ్యాల, గంజాయి ని సమాజం నుండి వెలివేయ డానికి కృత నిశ్చయంతో ఉన్నది అన్నారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని వాటి సాధనకు నిరంతర కృషి, సాధన చేయాలని అన్నారు. క్రమశిక్షణ తో కూడిన అలవాట్లకు మంచి విజయాలను అందిస్తాయి అన్నారు. పేదరికం నుండి కష్టపడి చదివి శాస్త్రవేత్త గా, రాష్ట్రపతి గా దేశానికి సేవలు అందించిన అబ్దుల్ కాలం జీవిత విజయం గురించి వివరించారు. దేశ భవిష్యత్తు కోసం అవకాశాలు లేని రోజుల్లో మహాను భావులు ఎంతో కృషి చేశారు, బంగారు భవిష్యత్తు కళ్ళ ముందు ఉన్నది టెక్నాలజీ, ఉన్నత విద్య, రవాణా లాంటి సౌకర్యాలు ఉన్నాయి మంచి మార్గాన్ని ఎంచుకుని ఎదగాలి అన్నారు. మంచి చెడులు గ్రహించి మంచి మార్గంలో నడవాలి అన్నారు, సోషల్ మీడియా కు బానిసలు కావద్దు, టెక్నాలజీనీ విద్య కోసం ఉపయోగించాలి అన్నారు. డ్రగ్స్ అనేవి యువతను నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. వీటికి దూరంగా ఉండాలి అన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో నేరాలకు



పాల్పడుతున్నారు, మానవ సంబం ధాలను హేళన చేస్తున్నారు అన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని తలిదండ్రులు కోరు కుంటారు. బాలికలు ఆత్మ అవిశ్వాసంతో ఉండాలి అన్నారు. బాలికలను ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి, పిర్యాదు చేయాలని అన్నారు. మహిళల, బాలల భద్రత, రక్షణలో ప్రదన్యంతో పని చేస్తున్నాము, బాధిత మహిళ లకు, బాలలకు సొంత అక్కలాగా సేవలు అందించడానికి పోలీసు అక్క కార్యక్రమం ఏర్పాటు చేశాం అన్నారు. సమాజంలో ప్రస్తుతం సైబర్ మోసాలు అనేవి తీవ్ర స్థాయిలో ఉన్నాయి, అపరిచితులు ప్రజల అత్యశను ఆసరాగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. పిల్లలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు, ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. పిల్లలు వాహనాలు నడపవద్దు, పాఠ శాలకు, కళాశాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అన్నారు. డ్రగ్స్ గంజాయి నిర్మూల నపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు, సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో జిల్లా పోలీస్ కళాబృందం విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పట్ల, క్రమశిక్షణ, విజయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో సూర్యాపేట బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతి నిధులు హిమబిందు, జయ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐలు యాదవేందర్, కనకరత్నం, షీ టీం ఎస్ఐ నీలిమ, విద్యార్థులు, బ్రహ్మ కుమారిస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకే ప్రాధాన్యత

భానుపురి /సూర్యాపేట టౌన్




సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది సామాజిక బాధ్యతను చేపట్టారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని గల జాతీయ రహదారి 65 పై వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పెద్ద పెద్ద గుంతలను ట్రాఫిక్ పోలీసులు మంగళవారం దగ్గరుండి పూడ్చివేయించారు. విస్తరణ పనులు, వర్షాలు, వాహనాల రద్దీ కారణంగా సూర్యాపేట పట్టణ పరిధిలో జాతీయ రహదారిపై ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాల వేగం అకస్మాత్తుగా తగ్గడం వల్ల ట్రాఫిక్ జామ్‌లు కూడా ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి, కంకరతో నింపి తాత్కాలికంగా మూసివేశారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డును సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారుల భద్రతే మా మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ గుంతలను పూడ్చినట్లు పేర్కొన్నారు. హైవేపై ప్రయాణించే వాహనదారులు కూడా నిఘా నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# సూర్యా పేట ప్రజలను అలరించనున్న జలకన్య ఎగ్జిబిషన్











-జలకన్య ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెట్రో ట్రేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జలకన్య ఎగ్జిబిషన్ సూర్యాపేట జిల్లా ప్రజలను అలరించడం ఉందని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 36వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటుచేసిన జలకన్య ఎగ్జిబిషన్ వారు ప్రారంభించి మాట్లాడారు. చిన్నలను పెద్దలను అలరించేలా జలకన్య షోతో పాటు ఆనందాన్ని పంచే జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్, అందరికీ ఉపయోగపడే స్టాల్స్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలు పాఠశాల లకు సెలవులు వచ్చినప్పుడు కొత్తగా ఏదైనా కోరుకుంటారని అలాంటి సమయంలో ఇలాంటి ఎగ్జిబిషన్లో ఎంతగానో ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పెద్దఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో ఎగ్జిబిషన్ ఐటమ్స్ ను ఉంచడంతో పాటు తగిన సౌక ర్యాలు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసే వారికి తమ సహాయ సహ కారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు జలకన్య ఎగ్జిబిషను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలగాని కృష్ణ, జ్యోతి కరుణాకర్, షేక్ ఫారుక్, నిర్వాహకులు అంకిత్, ఫిరోజ్, అలామ్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



సూర్యాపేట జిల్లా పెనపహాడ్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యాదగిరి ఇటీవల ఆకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన యాదగిరి కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అతని కుటుంబ సభ్యులకు అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. యాదగిరి గారి కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డీఎస్పీ రవి, జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజారామ్ ఎన్నిక

భానుపురి/సూర్యాపేట టౌన్



ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా మూడో మహాసభ ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో జరిగింది ఈ మహాసభల్లో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొన్న సమస్యలపై సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. అదే విధంగా అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

# ఈనెల 6న సీపీఎం నాయకులు కామ్రేడ్ రాసాల వెంకటేష్ స్థూపావిష్కరణ

-బహిరంగ సభకు రానున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.

భానుపురి/యాదాద్రి భువనగిరి:

సీపీఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి, బస్వాపురం గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ రాసాల వెంకటేష్ వర్ధంతి పురస్కరించుకుని ఈనెల 6వ తేదీన బస్వాపురం గ్రామంలో నిర్మించిన స్థూప అవిష్కరణకు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతున్నారని రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ తెలిపారు. భువనగిరి సుందరయ్య భవన్లో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతు కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఎర్రజెండా నాయకత్వంలో బతికినంత కాలం పేద ప్రజల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ప్రధానంగా రైతాంగము, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై అనేక ఉద్యమాలు నడిపా దరన్నారు. గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రాజెక్టు విషయంలో, నిర్వాసితుల విషయంలో, రైతులకు మార్కెట్ సౌకర్యం కోసం పోరాడారని తెలిపారు. సీపీఎం తీసుకున్న ప్రతి ఉద్యమంలో వారి




పాత్ర చాలా గొప్పదన్నారు. అలాంటి నాయకుడు ప్రజల మధ్యన లేకపోవడం ప్రజా ఉద్యమాలకు లోటన్నారు. వారి ఆశయాలను కొనసాగించడానికి వారిని స్మరించుకోవడానికి వారి యొక్క స్మారక స్థూపాన్ని గ్రామంలో నిర్మాణం చేయడం జరిగిం దన్నారు. వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈనెల ఆరవ తేదీన స్థూపావిష్కరణతో పాటు బహిరంగ సభ నిర్వహి స్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న రైతులు వ్యవసాయ కూలీలు, కార్మికులు వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య , సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ , జిల్లా నాయకత్వం పాల్గొని ప్రసంగి స్తారని, ప్రజానాట్య మండలి కళాకారుల కళారూపాలు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్య దర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్య దర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణా, కమిటి సభ్యులు పాండాల మైసయ్య, కొండపురం యాదగిరి పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో చోరీ యత్నం.. క్లూస్ టీం ఆధారాల సేకరణ





భానుపురి/నాగార్జునసాగర్ టౌన్:

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ డౌన్ పార్క్ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరీ యత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై ఆలయకమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగొండ నుంచి క్లూస్ టీంను రప్పించారు. క్లూస్ టీం ఏఎస్ఐ ప్రభు, సిబ్బంది సలీం సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివిధ ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు సేకరించామని, త్వరలోనే నిందితులను గుర్తించి అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మంజుల జనార్ధన్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రమేష్ జీ, మాయకోటి శంకర్, ఉపాధ్యక్షుడు అలుపూరి శ్రీనివాస్, కే. వెంకటేశ్వర్లు గౌడ్, జాయింట్ సెక్రటరీ గోలి పరమేష్, చెరుపల్లి వాసు, నాగరాజు యాదవ్, కాంపల్లి రామస్వామి, యోహాను, ఆలయ పూజారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

భానుపురి/ యాదాద్రి భువనగిరి:



యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సంస్థాన్ నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ ( జీడి) ఎంట్రీ బుక్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, నమోదు విధానం సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు మరియు స్టేషన్‌లోని మొత్తం వాతావరణాన్ని పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జగన్ ఎస్పీ వెంట ఉండి పోలీస్ స్టేషన్ పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలు మరియు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అందించారు. పోలీస్ స్టేషన్‌లో క్రమశిక్షణ, రికార్డుల సమర్థవంతమైన నిర్వహణ, అప్రమత్తత, ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన మరియు ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం సిబ్బంది అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశించారు.

# తల్లి బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భానుపురి/ యాదాద్రి భువనగిరి:

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి,బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సి పాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం--3, మరియు రాయగిరి అంగన్వాడీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శిం చారు.. ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నా రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాల సంఖ్య ఎంతఅని,వారందరూ ప్రతిరోజూ కేంద్రానికి హాజరవు తున్నారా లేదా అనే వివరాలను సంబంధిత అధి కారులను అడిగి తెలుసుకున్నారు. హాజరును ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణ ను పరిశీలించారు. చిన్నారులకు ప్రతిరోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని , చదువు,ఆటల ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు




రంగులు, బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించా లని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరిశీలిం చారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అంది స్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగినంతగా సరఫరా అవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు . అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి తెలుసు కున్నారు. ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించు కుంటున్నారని గర్భిణీ స్త్రీని కలెక్టర్ తెలుసుకున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలు గా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేకరించాలని సూచిం చారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి, పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్, యం పి డి ఓ నవీన్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## మిర్యాలగూడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

భానుపురి/మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 1500 మంది విద్యార్థులు ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి "రాష్ట్రంలో మార్పు రావాలి, కాంగ్రెస్ పోవాలి, మా విద్యార్థుల స్కాలర్షిప్ రావాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో రూ. 10,500 కోట్ల స్కాలర్షిప్ బకాయిలు ఉండగా... గత ప్రభుత్వం పేరు చెప్పి ప్రస్తుత ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. కోర్టు పదేపదే ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలు విడుదల చేయకుంటే ఆగస్టు 6న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాలో పాల్గొంటామని ప్రకటించారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బతికిబట్ట కట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే గతికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మూడవత్ రవి నాయక్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ తో పాటు లోహి, ఝాన్సీ, బన్ని, హనుమంతు, పవన్, బిస్మిల్లా, తరుణ్, కల్పన, రాధిక, కళ్యాణి, స్పందన, శిరీష, కావ్య, అంజలి, మానస తదితరులు పాల్గొన్నారు.